VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE: 9494498787,9440232308.


# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి ఆదివారం 17-03-2024 సంపుటి : 06 సంచిక : 185 పేజీలు : 8 వెల : రూ 3-00

# అభ్యర్థుల జాబితా చరిత్రలో నిలిచిపోయే ఘట్టం



**50శాతం మేరకు అభ్యర్థుల ఎంపికలో మార్పులు**
**ఎస్సీ,ఎస్టీ, బిసిలకు జాబితాలో పెద్దపీట**
**ఇంత ధైర్యంగా మార్పు చేయడం మాకే సాధ్యం**
**అభ్యర్థుల జాబితా విడుదల సందర్భంగా సిఎం జగన్ ప్రకటన**

కడప,మార్చి16(: వచ్చే ఎన్నికల్లో అభ్యర్థుల జాబితా చరిత్రలో నిలిచిపోయే ఘట్టం అని వైకాపా అధినేత, సిఎం జగన్ అన్నారు. రాష్ట్రంలో మహిళల కోసం ఎంతో చేశాం. వారికి ఎంతో సామా జిక న్యాయం చేసినా అది కూడా నాకు సంతృప్తిని ఇవ్వడంలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో మహిళల కోసం మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ స్థాయిలో మార్పులు చేయగలిగిన ధైర్యం ఎవరికీ ఉండకపోవచ్చు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఇంత ధైర్యం ఉందని, ప్రజల మీద ఆ మేరకు నమ్మకం ఉందని కూడా చెప్పడానికి సంతోషపడుతున్నాను అని అన్నారు. ఇడుపులపాయలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల ప్రకటన అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ.. ఈరోజు విడుదల చేస్తున్న ఈ జాబితాలో 25 పార్లమెంట్ స్థానాలకు, 175 అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన పేర్లు ఉన్నాయన్నారు. అంతకుముందు ఇడుపులపాయలో తన తండ్రి వైఎస్ సమాధి వద్ద జగన్ ప్రార్థనలు చేశారు. ఇందులో ఒకే ఒక అనకాపల్లి ఎంపీ స్థానం ఒక్కటి పెండింగ్ పెట్టాం. మిగతావి లిస్ట్ అనౌన్స్ అయినట్లే. ఎప్పుడూ చూడని విధంగా సామాజిక న్యాయం చేశామని తెలిపారు. చేతల్లో కూడా చేసి చూపించగలిగాం దేవుడి దయతో అని చెప్పడానికి సంతోషపడుతున్నానని జగన్ పేర్కొన్నారు. 50 శాతం కచ్చితంగా నా అని సంబోధిస్తూ ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు, మైనార్టీలకు కచ్చితంగా అమలయ్యేలా చట్టం చేసిన ప్రభుత్వం మనది అన్నారు. మొత్తం ఈరోజు 200 స్థానాలకు గానూ 100 స్థానాలు అంటే 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చాం అన్నారు. నా అని పిలుచుకుంటూ 50 శాతం సీట్లు ఏకంగా వీరికే ఇవ్వగలగడం ఇది చరిత్రలో, ఆంధ్ర రాష్ట్ర హిస్టరీలో ఎప్పుడూ కనీవినీ ఎరుగని ఘట్టంగా పేర్కొన్నారు. ఏకంగా 59 స్థానాలు బీసీలకే కేటాయింపులు చేశామన్నారు. 175 అసెంబ్లీ స్థానాలకు 48 అసెంబ్లీ స్థానాలు, 25 ఎంపీ స్థానాలకు గానూ 11 స్థానాలుబీసీలకే కేటాయింపులు జరిగింది. మహిళలకు ఇంతకుముందుకన్నా బెటర్‌గా చేశాం. అయినా ఇది కూడా నాకు సంతృప్తిని కలిగించడం లేదు. వచ్చే ఎన్నికలు వచ్చే సరికి ఇంకా వేగంగా అడుగులు వేయించే కార్యక్రమం చేస్తున్నాం. 200 స్థానాలకు 22 స్థానాలు అంటే 12 శాతం (మిగతా 8లో )

# ఎపిలో మే13న ఒకేదశలో ఎన్నికలు

**పార్లమెంట్‌తో పాటు, అసెంబ్లీ పోలింగ్**
**ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల**

న్యూఢిల్లీ,మార్చి16: ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం తేదీలు ప్రకటించింది. సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏపీలో మే 13 న ఎన్నికల పోలింగ్ జరగనుండగా జూన్ 4 న కౌంటింగ్ జరగనుంది. ఏప్రిల్ 18న అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు ఏప్రిల్ 15 చివరి తేదీగా నిర్ణయించారు. 26 ఏప్రిల్ న నామినేషన్ల స్క్రూటినీ జరగనుంది. అభ్యర్థుల ఉపసంహరణకు గడువు ఏప్రిల్ 29గా ప్రకటించింది.



అసెంబ్లీ ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికలకు సైతం తేదీలు ఖరారయ్యాయి. ఎలక్షన్ షెడ్యూల్ రావడంతో వెంటనే ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చింది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు ఈ కోడ్ వర్తించనుంది. రాజకీయ పార్టీలు, నేతలు ఎలక్షన్ కోడ్ ను తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది కాగా.. ఆంధ్రప్రదేశ్ లో గత అసెంబ్లీ ఎన్నికలు 2019లో జరిగాయి. వైసీపీ ఘన విజయం సాధించగా టీడీపీ ప్రతిపక్షానికి పరిమితమైంది. పూర్తి మెజారిటీతో అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ ఐదేళ్లు పదవిలో ఉన్నారు. దీంతో మరోసారి ఎన్నికల్లో గెలిచి రెండో సారి అధికారం చేపట్టేందుకు వైసీపీ ప్రయత్నాలు చేస్తుండగా.. టీడీపీ జనసేన బీజేపీలతో కూడిన కూటమి గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతోంది. ఫలితంగా ఈ ఏడాది జరిగే ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలు వాడీ వేడీగా సాగనున్నాయి.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితా



కడప,మార్చి16:వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఇడుపులపాయలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధికి శనివారం సీఎం జగన్ నివాళులర్పించారు. అనంతరం ఆయన సమక్షంలో లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు అభ్యర్థుల పేర్లను చదివి వినిపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 శాతం సీట్లు కేటాయించినట్లు చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు వీళ్లే.. శ్రీకాకుళం

**పెండింగ్లోనే అనకాపల్లి ఎంపి స్థానం**
**ఇడుపులపాయ వేదిక విడుదల**

- ధర్మాన ప్రసాదరావు, ఆమదాల వలస - తమ్మినేని సీతారాం, పాతపట్నం -రెడ్డి శాంతి, నరసన్న పేట - ధర్మాన క్రిష్ణదాస్, టెక్కలి - దువ్వాడ శ్రీనివాస్, ఇచ్ఛాపురం - పిరియా విజయ, పలాస - డా।। సీదిరి అప్పలరాజు, రాజాం (ఎస్సీ) - డాక్టర్ తలే రాజేశ్, విజయనగరం - కోలగట్ల వీరభద్రస్వామి, బొబ్బిలి- సంబంగి వెంకట చిన అప్పల నాయుడు గజపతి నగరం- బొత్స అప్పల నర్సయ్య, చీపురుపల్లి- బొత్స సత్యనారాయణ, నెల్లిమర్ల -బడ్డు కొండ అప్పల నాయుడు, ఎచ్చెర్ల- గొర్లం కిరణ్‌కుమార్, గాజువాక - గుడివాడ అమర్‌నాథ్, విశాఖ దక్షిణ - వాసుపల్లి గణెళిశ్, విశాఖ ఉత్తర - కేకే రాజు, భీమిలి - ముత్తంశెట్టి శ్రీనివాసరావు విశాఖ తూర్పు - ఎంవీవీ సత్యనారాయణ విశాఖ పశ్చిమ - అడారి ఆనంద్ శృంగవరపుకోట - కడుబండి శ్రీనివాసరావు పెందుర్తి - అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పాయకరావుపేట (ఎస్సీ) - కంబాల జోగులు చోడవరం - కరణం ధర్మశ్రీ నర్సీపట్నం - పెట్ల ఉమాశంకర్ గణెళిశ్ అనకాపల్లి - మలసాల భరత్‌కుమార్ మాడుగుల - బూడి ముత్యాల నాయుడు ఎలమంచిలి - ఉప్పలపాటి వెంకట రమణమూర్తి రాజు (కన్నబాబు రాజు) అరకు (ఎస్టీ) - రేగం మత్స్యలింగం పాడేరు (ఎస్టీ) - మత్స్యరస విశ్వేశ్వరరాజు రంపచోడవరం (ఎస్టీ) - నాగులపల్లి ధనలక్ష్మి పార్వతీపురం (ఎస్సీ) - అలజంగి జోగారావు కురుపాం (ఎస్టీ) - పాముల పుష్ప శ్రీవాణి సాలూరు (ఎస్టీ) - పీడిక రాజన్నదొర పాలకొండ (ఎస్టీ) - విశ్వాసరాయి కళావతి ప్రత్తిపాడు - వరుపుల సుబ్బారావు జగ్గంపేట- తోట నరసింహం తుని- దాడిశెట్టి రాజా పిఠాపురం- వంగా గీత కాకినాడ సిటీ - ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి కాకినాడ రూరల్ - కురసాల కన్నబాబు పెద్దాపురం(మిగతా 8లో )

# నేడు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

**కలెక్టర్లు,ఎస్పీలతో సిఎస్ సమీక్ష**

అమరావతి,మార్చి16: ఏపీపీఎస్సీ గ్రూపు-1(స్క్రీనింగ్ ప్రిలిమ్స్ పరీక్ష ఆదివారం జరగనున్నదని సీఎస్ జవహర్ రెడ్డి అన్నారు. పరీక్షకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. గ్రూపు-1 ప్రిలిమ్స్ ఏర్పాట్లపై విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా 301 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరగనున్నాయని చెప్పారు. మొత్తం లక్షా 48 వేల 881మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని చెప్పారు. ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ పేపర్-1, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పేపర్-2 పరీక్ష జరుగుతుందని వెల్లడించారు. గ్రూపు-1 పరీక్షలు జరిగే పరీక్షా కేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఇద్దరు పురుష, ఇద్దరు మహిళా పోలీసులతో తగిన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకై ప్రతి జిల్లాకు ఒక ఐఏఎస్ అధికారిని ఇన్‌చార్జిగా నియమించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూమ్ ద్వారా పరీక్షలు జరుగుతున్న తీరును నిరంతరం పర్యవేక్షించాలని ఏపీపీఎస్సీ అధికారులను సీఎస్ ఆదేశించారు. పరీక్ష అనంతరం ఆన్సర్ షీట్లు ఇతర సామాగ్రి కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య స్టాం÷-రగ్ రూమ్‌లకు తరలిస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్లు, ఎస్పీలకు సీఎస్ జవహర్‌రెడ్డి ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

# దొంగ ఓట్ల కోసం వైసిపి కుట్ర

**నేడు ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్న మోడీ**
**బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి వెల్లడి**

విజయవాడ,మార్చి16:రాబోయే ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయించుకోవడానికి వైసీపీ కుట్ర పన్నుతోందని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ఆదివారం ఎన్నికల శంఖారావాన్ని ప్రధాని మోదీ ప్రారంభించబోతున్నారని పురందేశ్వరి తెలిపారు. శనివారం నాడు బీజేపీ కార్యాలయంలో పురందేశ్వరి మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనకు ప్రతి ఒక్కరూ బీజేపీ పట్ల ఆకర్షితులవుతున్నారని చెప్పారు. ఇతర పార్టీలో సమర్ధవంతంగా పనిచేసిన వారు తమ పార్టీకి ఆకర్షితులై చేరుతున్నారని అన్నారు. ఏపీలో వైసీపీ పాలనలో అవినీతి బాగా పెరిగిపోయిందని అన్నారు. రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగుతుందన్నారు. మూడు ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి సీఎం జగన్‌రెడ్డి పాలిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఇక ఎన్నికలకు అడుగుపెట్టినట్లేనని చెప్పారు. జగన్ దుష్టపాలనకు చరమగీతం పాడాల్సిన బాధ్యత ప్రతి ఆంధ్రుడిపై ఉందని చెప్పారు. దొంగ ఓట్లు వేయించుకోవడానికి వైసీపీ సమయాత్తం అవుతుందన్నారు. వై నాట్ 175 అంటే దొంగ ఓట్లతో గెలుద్దామనే జగన్ ధీమాగా ఉన్నారని చెప్పారు. డీఎస్సీ పరీక్షలో పది లక్షల మంది ఎన్నికల్లో పాల్గొనకుండా ఉండాలనే ఎన్నికల సమయంలో పరీక్షలు పెట్టారని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగ సంఖ్య పెంచింది జగనే అని ధ్వజమెత్తారు.

# మీరు సినిమాల్లో హీరో కావచ్చు...

**రాజకీయాల్లో మాత్రం నేనే హీరోను**
**జనసేనకు ముద్రగడ ఘాటు సమాధానం**

కాకినాడ,మార్చి16(: మీరు సినిమాల్లో హీరో కావొచ్చు. రాజకీయాల్లో మాత్రం నేనే హీరోను అంటూ ముద్రగడ పద్మనాభం వ్యాఖ్యానించారు. వైసిపిలో తాను చేరినందుకు తనపై సోషల్ మీడియాలో తప్పుడు రాతలు రాస్తున్నారంటూ కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జనసేన పార్టీ అధినేత పవన్, ఆయన అభిమానులపై మండిపడ్డారు. శనివారం ఉదయం కిర్లంపూడిలో ముద్రగడ మీడియాతో మాట్లాడుతూ ఘనమైన కుటుంబ చరిత్ర తమది అని అన్నారు. నిన్న సిఎం జగన్ సమక్షంలో వైసిపిలో చేరాననీ కానీ, ఇప్పుడు తనపై సోషల్ మీడియాలో తప్పుడు రాతలు రాస్తున్నారని అన్నారు. తాను రాజకీయాల్లోకి రావడానికి కాపులు కారణం కాదు అని బేషరతుగానే వైసిపిలో చేరానన్నారు. ప్రజలకు సేవ చేయడానికే ఈ పార్టీని ఎంచుకున్నానన్నారు. కాపులు, దళితుల కోసం తాను ఉద్యమించానన్నారు. దళితుల భిక్షతోనే ఈ స్థితికి వచ్చానని తెలిపారు. కిర్లంపూడి స్పరంచ్ పదవులు వస్తే.. బీసీని గెలిపించానన్నారు. ఏ ఉద్యమం చేసినా బీసీలు, దళితులే ముందుండి నడిపించారని.. తన వర్గాన్ని.. తన మనుషులను కాపాడుకోవడానికి ఏమైనా చేస్తానని ముద్రగడ అన్నారు. రాజకీయాల్లో మొలతాడు లేనివారు ఇప్పుడు నాకు పాఠాలు చెబుతున్నారు. అసలు మీరు చెప్పినట్లు నేను ఎందుకు రాజకీయం చేయాలి. నాకు చెప్పడానికి ఆయన ఎవరు. అసలు చంద్రబాబు ఐదేళ్ల పాలనలో అసలు పవన్ ఎక్కడ ఉన్నాడు. కాపు జాతిని అవమానించినప్పుడు పవన్ ఎందుకు స్పందించలేదు. మీరు సినిమాల్లో హీరో కావొచ్చు. రాజకీయాల్లో మాత్రం నేనే హీరోను‘ అంటూ ముద్రగడ వ్యాఖ్యానించారు. సిఎం జగన్ కుటుంబానికి ఓ చరిత్ర ఉందని ముద్రగడ అన్నారు. జగన్ దగ్గరకు ఎందుకు వెళ్ళావు?.. మా నాయకుడు దగ్గరకు ఎందుకు వెళ్ళ లేదు ? అంటూ కొందరు పోస్టింగ్‌లు పెడుతున్నారు. మీరేంటీ పొడుగు?.. సినిమాలో ఆయన గొప్ప కావొచ్చు. నేను రాజకీయాల్లో గొప్ప. ఆ మాటకొస్తే రాజకీయాల్లోను.. సినిమా ఫీల్డ్‌లో నేను ముందున్నాను. మీరా నాకు పాఠాలు నేర్పేది?‘.. అని జనసేన కార్యకర్తలపై ముద్రగడ మండిపడ్డారు. ’వైసిపి వ్యవస్థాపకుల్లో నేను ఒకడిని.

# జగన్ పాలనకు కౌంట్ డౌన్ ప్రారంభం

**ఉన్మాది పాలనకు చరమగీతం పాడాల్సిందే**
**ఎన్నికల కోడ్తోఓ ఇక అరాచకాలకు అడ్డుకట్ట**
**ఎన్డీఎకు దేశంలో 400 సీట్లు ఖాయం**
**ఎపిలోనూ ఎన్డీఎకే అధికారం**
**టిడిపి లీగల్ సెల్ సమావేశంలో చంద్రబాబు**



విజయవాడ,మార్చి16: కేంద్ర ఎన్నికల సంఘం ఏపీలో ఎన్నికల తేదీలను ప్రకటించడంతో ఎపిలో జగన్ పాలనకు కౌంట్ డౌన్ మొదలయ్యిందని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే ఇక అరాచక పాలనకు చరమగీతం పడినట్లేనని అన్నారు. టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో శనివారం నాడు జనరల్ ఎలక్షన్ సమ్మిట్ జరిగింది. ముఖ్య అతిథిగా చంద్రబాబు హాజరయ్యారు. వివిధ ప్రాంతాల నుంచి పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... చరిత్రలో నిలిచిపోయేలా దేశంలో ఎన్డీఏ 400కు పైగా సీట్లను గెలువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతకాలం దాడులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన జగన్ ప్రభుత్వం అరచాకాలకు తెరపడిందన్నారు. ఎన్నికల సంఘం తేదీల షెడ్యూల్ కూడా ఇచ్చిందని... వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని సమర్ధవంతంగా అడ్డుకోవాలని చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు గెలవాలి... రాష్ట్రం నిలబడాలి అనే స్లోగన్‌తో ముందుకు సాగుతామని తెలిపారు. ఇంకా 57 రోజులు పోలింగ్‌కు సమయం ఉందన్నారు. చరిత్ర తిరగ రాయబోతున్నామని సైకోను ఇంటికి పంపించేందుకు ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఇప్పటి నుంచే ఎలక్షన్ కోడ్ అమల్లోకి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సైకో దురాగతాలను ప్రజలకు చెప్పాలని అన్నారు. ధైర్యంగా ఒక అడుగు ముందుకు వేయాలని.. దుర్మార్గపు పాలనను తరిమి కొట్టాలని అన్నారు. ఏపీలో, దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం స్థాపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సైకో పాలనను , సైకోని ఓడించడం ఖాయమన్నారు. కౌంట్ డౌన్ ప్రారంభం అయ్యిందని ఉన్మాదులను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఏపీలో కూడా రికార్డు స్థానాల్లో గెలుస్తామని ఏపీని అభివృద్ధి చేస్తామని అన్నారు. వనరులను ఉపయోగించుకుని అభివృద్ధిలోఆంధ్రానుఅగ్రగామిగా మలుస్తామని వివరించారు. రాష్ట్రం హితం కోరి టీడీపీ, (మిగతా 8లో )

# సంపాదకీయం

ఆదివారం 17-03-2024

## విపక్షాల ఐక్యత ఓ ఎండమావి !

పార్లమెంట్ ఎన్నికల నగరా మోగిన వేళ దేశంలో బిజెపికి ధీటుగా..ప్రజలకు భరోసా కల్పించేలా విపక్షాలు ముందుకు రావడంలో విఫలం అయ్యాయనే చెప్పాలి. ప్రధాన సమస్యలపై తమ వాగ్దానాలను విపక్షాలు చెప్పలేకపోతున్నాయి. దీంతో దేశంలో మోడీ మరింత బలోపేతం అవుతున్నారు. ప్రాంతీయ పార్టీలు తమ స్వలాభం కోసం ఆయా రాష్ట్రాలకు పరిమితం అయ్యాయి. బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించడంలో గత పదేళ్లుగా కాంగ్రెస్ బోర్లా పడింది. అందుకే దేశంలో బిజెపికి ప్రత్యామ్నాయం సృష్టించడంలో ప్రాంతీయ పార్టీలు విఫలం అవుతూ వస్తున్నాయి. కాంగ్రెస్‌తో కలసి వెళ్లాలని కొందరు..కాంగ్రెస్ లేకుండా వెళ్లాలని మరికొందరు వాదులాడుకుకుంటున్నాయి. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలన్నీ కూడా ఇండియా కూటమి ఏర్పాటు చేసినా పెద్దగా ప్రభావం కానరావడం లేదు. రానున్న రోజుల్లో తామంతా కలసికట్టుగా సాగుతామని కాంగ్రెస్ భావిస్తున్నా ఢిల్లీ, పంజాబ్ బెంగాల్,యూపి లాంటి రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలదే పట్టగా ఉంది. కాంగ్రెస్ సీట్ల సర్దుబాట్ల సమయంలోనే పిల్లిమొగ్గలు వేయాల్సిన దుస్థితి తెచ్చుకుంది. ప్రాంతీయ పార్టీలు తమ రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో కలస ఇపోరాడేందుకు సిద్దంగా లేవు. బెంగాల్లో మమతా బెనర్జీ తీరే ఇందుకు నిదర్శనంగా చూడాలి. మోడీ పాలనకు సమాధి కట్టాలని కాంగ్రెస్ భావిస్తే తాను మాత్రం దేశ నిర్మాణంలో ముందుకు సాగుతున్నానని మోడీ ప్రజలకు చెబుతున్నారు. అయితే అందుకు తగ్గట్లుగా కాంగ్రెస్ కార్యాచరణ లేకుండా పోయింది. ప్రజలకు చేరువయ్యేలా విపక్షాలు ప్రయత్నాలు చేయడం లేదు. ఇకపోతే వరుసగా వివిధ రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత ప్రతిపక్షాలు మోదీని ఎదుర్కొనే విషయంలో వెనక్కి తగ్గాయనే భావించాలి. మునుపటి దూకుడును ప్రదర్శించడం లేదు. ఇడి,ఐటి దాడుల తరవాత ఒక్కో పార్టీ నైజమేమిటో..వాటి గుణగణాలేంటో తెలుస్తోంది. అన్ని పార్టీలు అవినీతి మరకలను అంటించుకున్నవే. ఏ ఒక్కటి కూడా బురదపడకుండా ఉన్న పార్టీ కాదని తేలిపోయింది. ఇదే ఇప్పుడు మోడీ బలంగా మారింది. అందుకే ఇడి కేసులపై ఎదురుదాడికి దిగుతున్నారు. లిక్కర్ స్కామ్‌లో కూరుకుపోయిన ఎమ్మెల్సీ కవిత ఇడిపై ఎదురుదాడికి దిగడం..నన్ను బెదిరిస్తోంది అనడం.. ఆడవాళ్లను ఇంటికే వచ్చి విచారించాలని అనడం చూస్తుంటే..సుద్దపూస మాటలను ఎవరు కూడా నమ్మరని గుర్తించాలి. తప్పులు చేసిన వారు ఆడా మగా అయినా తప్పించుకోలేరు. తాజాగా కవిత అరెస్ట్ ద్వారా అయినా కేసుల నిగ్గు తేల్చాలి. గతంలో ఇందిరాగాంధీ, జయలలిత, శశికల లాంటి వారంతా విచారణలకు హాజరయ్యారు. తప్పులకు శిక్షలు అనుభవించారు. ఇప్పుడు కవిత కూడా కడిగిన ముత్యంలా వస్తే ప్రజలు ఆదరిస్తారు. వరుసగా ఆయా పార్టీల నేతలపై వస్తున్న కేసులన్నీ ఆయా పార్టీల్లో నేతల అవినీతి వ్యవహారాలను బయటపెడుతున్నాయి. దీంతో మోడీ సహజంగానే ఇలాంటి కేసుల ఆధారంగా ప్రాంతీయ పార్టీలను దునుమాడుతున్నారు. వాటిని మట్టుపెట్టే ప్రయత్నంలో ఉన్నారు. మరోవైపు తృణమూల్ ఎందుకనో కాంగ్రెస్‌తో దూరం పెంచుకుంటోంది. ఇప్పటికే కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేసిన బిజెపి ప్రాంతీయ పార్టీలను నిర్మూలించడంపై ఎప్పుడో దృష్టిసారించింది. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు ప్రజా ప్రయోజనాలను కాపాడుకోవడానికైనా కలిసికట్టుగా వస్తాయన్న పట్టుదల కానరావడం లేదు. ఈ ఏడాది పార్లమెంటుతో పాటు ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లోనూ ఎన్నికలు జరుగ నున్నాయి. బిజెపిని ఎదుర్కోవడానికి వాటికి సమిష్టి పోరాటం అవసరం. ఇటీవలి ఫలితాల నుంచి ఆయా ప్రాంతీయ పార్టీలు పాఠాలు నేర్చుకోవాలి. గత పది సంవత్సరాల్లో తరచూ వస్తోన్న ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం చిన్న విషయం కాదు. మళ్లీ మళ్లీ బిజెపికి ఓటు ఎందుకులే అన్న నిరాసక్తత జనంలో రాకుండా బిజెపి చూసుకుంటోంది. ఓటింగ్‌కు వెళ్లాలి, బిజెపిని గెలిపించాలి అన్న ఒక రకమైన భావనను బిజెపి బలంగా ప్రచారం చేస్తోంది. కేవలం సామాజిక సమీకరణాలే కాకుండా,క్షేత్రస్థాయి నుంచి పనిచేసే బలమైన సంస్థాగత శక్తిని బిజెపి పటిష్టం చేసుకుంటూ పోతోంది. గోరంత అభివృద్ధిని కొండంతగా.. గోరంత పనులను కొండంతగా భూతద్దంలో చూపే ప్రయత్నాలు నిరంతరం సాగుతున్నాయి. బిజెపితో తమకేమి ఒరిగిందిలే అని సామాన్య ప్రజలు భావించకుండా నిరంతరాయంగా వారిని బిజెపి మూడ్‌లోకి తీసుకుని వచ్చే యత్నాలు సోషల్ మీడియా ద్వారా చేస్తూనే ఉన్నారు. ఈ మంత్రం తెలిసినందు వల్ల వారిని లబ్దిదారులుగా గుర్తించి నిరంతరాయంగా బిజెపి నేతలు వారిపైనే దృష్టి కేంద్రీకరించారు. అన్నిటికంటే ముఖ్యమైన విషయమేమిటంటే బిజెపిలో ఎలాంటి లుకలుకలు లేవు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే కాదు, జాతీయ, రాష్ట్ర పార్టీలు కూడా కలిసికట్టుగా పనిచేసేలా చూసుకుంటున్నారు. అలాగే నరేంద్రమోడీ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో సమర్థించేలా వాతావరణం సృష్టిస్తున్నారు. వ్యతిరేకత రాకుండా మసిపూసి మారేడుగాయ చేస్తున్నారు. అందుకే రాజకీయ క్రీడలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని మించిన వారు లేరని ఇటీవలి రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. నరేంద్రమోదీ, అమిత్‌షాలు ఎన్నికల వ్యూహంలో దిట్టలు. కనుక ప్రాంతీయ పార్టీలు ప్రజల మనసులు గెల్చుకుని కలసి కట్టుగా ముందుకు వెళతారన్న ఆశలు కానరావడం లేదు. తెలంగాణలో కూతురు కవిత ఇడి కేసులో ఇరుక్కోవడం ఇప్పుడు కెసిఆర్‌కు పెద్ద తలనొప్పిగా మారింది.

## ఎన్నికల సమాచారాన్ని మీడియాకు చేరవేయండి

---జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు




---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 16-సాధారణ ఎన్నికలు 2024 ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు చేరవేయాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు డిపిఆర్ఓ ను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల మీడియా సెంటర్, కమాండ్ కంట్రోల్ రూమ్, కంప్లైంట్ సెల్ తదితర విభాగాలను డిఆర్ఓ ఎ. పద్మజతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ 2024 సాధారణ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు చేరవేయాలని ఆదేశించారు. ఎన్నికల మీడియా సెంటర్ లో 1952వ సంవత్సరం నుండి 2019 వరకు లోక్ సభ, అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేసిన అభ్యర్థులు, సమీప ప్రత్యర్థులపై గెలుపొందిన ఓట్ల వివరాలతో వున్న సమాచారాన్ని మీడియాకు ఇవ్వాలన్నారు, నంద్యాల పార్లమెంటు నియోజకవర్గంలో పాటు ఆళ్లగడ్డ, శ్రీశైలం, నందికొట్కూర్, నంద్యాల, బనగానపల్లి, డోన్, అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేసిన అభ్యర్థులు, సమీప ప్రత్యర్థులపై గెలుపొందిన ఓట్ల వివరాలు, నియోజకవర్గ మ్యాపుల్లో సంక్షిప్తమై ఉన్న పోలింగ్ స్టేషన్ల వివరాలు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే నమోదు చేసుకొని తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కమాండ్ కంట్రోల్ రూమ్ సందర్శించి ఎన్నికల ప్రవర్తన నియమావళి పటిష్ట అమలుపై ప్రసార మాధ్యమాలలో ప్రసారం అవుతున్న అంశాలను నిరంతరం పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను ఆదేశించారు. కంప్లైంట్ సెల్ కు వచ్చే ఫిర్యాదులను కూడా వెంటనే స్పందించి తక్షణ చర్యలను తీసుకోవాలని ఆయన సంబధిత అధికారులన ఆదేశించారు. అలాగే ఎన్నికల విభాగాన్ని పరిశీలించి సిబ్బంది ఎవరెవరు ఏఏ పనులు చేస్తున్నారన్న అంశాలపై ఆరాతీస్తూ ఎన్నికల విధుల్లో అలసత్వం లేకుండా అప్పగించిన పనులను వెంటనే చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.

## నాడు నేడు కింద పాఠశాల ఎలాంటి పురోగతి లేదు

--ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్








- -- విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 16- పట్టణంలో గల నూనెపల్లె పొట్టి శ్రీరాములు మున్సిపల్ పాఠశాలను శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అకస్మిక తనిఖీ చేసారు.,విద్యా శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐఏఎస్ ప్రవీణ్ ప్రకాష్ మాట్లాడుతూ పాఠశాలలో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకపోవడం, విద్యార్థులు చదువుల్లో ఎలాంటి పురోగతి సాధించకపోవడం,పాఠశాల ఉపాధ్యాయులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు ,పాఠశాల హెచ్ఎం రేణుకా దేవి పై,అసహనం వ్యక్తం చేశారు,జిల్లా అధికారుల డీఈఓ సుధాకర్,ఎంఈఓ బ్రహ్మం నాయక్ ,పై కూడా ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. "టీ కాఫీ తాగడం తప్పు" నాడు నేడు కింద ఎలాంటి మార్పు లేని ఈ పాఠశాలను చూసి ఆశ్చర్యానికి గురయ్యానని అన్నారు. ఐఏఎస్ అధికారి అడుగుతున్న ప్రశ్నలకు, మౌనం పాటించిన,జిల్లా అధికారులు ఎటువంటి సమాధానాలు ఇవ్వకపోవడం గమనార్థం

## శ్రీ కాళహస్తి ఆలయ అధికారుల చే మార్కెట్ ప్రసాద్ దంపతులకు ఘన సత్కారం..



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 16-నంద్యాలకు చెందిన కూరగాయల వ్యాపారి మార్కెట్ ప్రసాద్ దంపతులకు శ్రీకాళహస్తి క్షేత్రంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శ్రీకాళహస్తి క్షేత్రంలో ముగిసిన సందర్భంగా సన్మానించారు. శ్రీకాళహస్తి క్షేత్రంలో జరిగే బ్రహ్మోత్సవాలతో పాటు వివిధ ఉత్సవాలకు మరియు కార్తీకమాసం ఇతర సందర్భాల్లో అవసరమగు కూరగాయల తో పాటు ఆర్థిక సహాయ సహకారాలు గత కొన్ని సంవత్సరాల నుంచి అందిసన్తూ ఉండడంతో దీనికి గుర్తింపుగా దాతలను గౌరవింపులో భాగంగా శ్రీకాళహస్తి క్షేత్రంలోని ధూర్జటి కళాక్షేత్రంలో ఏర్పాటుచేసిన అభినందన సభలో ఘనంగా ఆలయ ఈవో ఎస్ వి నాగేశ్వరరావు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ పాలకమండలి సభ్యులు అంజూరి శ్రీనివాసులు దుశ్శాలువతో సత్కరించి మెమొంటో మరియు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మార్కెట్ ప్రసాద్ మహానంది క్షేత్రంలో జరిగే నిత్య అన్న ప్రసాద వితరణానికి అహోబిలం శ్రీకాళహస్తి క్షేతాలకు ముఖ్య పర్వదిన సందర్భాల్లో ఉచితంగా కూరగాయల వితరణతోపాటు ఆర్థిక సహాయ సహకారాలు కూడా అందజేస్తూ ఉండడంతో దాతలకు ఇచ్చే గౌరవ సూచకంగా సన్మానించడం విశేషం.

## ఎన్నికల విధులకు వలంటీర్ల దూరం

విజయవాడ, మార్చి 16రాష్ట్రంలో గ్రామ, వార్డు వాలంటీర్లపై ఏపీ ప్రభుత్వం కీలక ఆదేశాలిచ్చింది. వాలంటీర్లను ఏ రూపంలోనూ ఎన్నికల విధుల్లో వినియోగించరాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రక్రియకు వారిని పూర్తిగా దూరంగా ఉంచాలని స్పష్టం చేశారు. అన్ని రకాల ఎన్నికల విధుల నుంచి వారిని తక్షణమే తొలగించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లుగానూ నియమించవద్దని పేర్కొన్నారు. ఈ ఆదేశాలు ఉల్లంఘిస్తే ఈసీ మార్గదర్శకాల మేరకు చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలను అన్ని జిల్లాల కలెక్టర్లకు సీఎస్ పంపించారు.

## అభిరుచి సేవా సమితి ఆధ్వర్యంలో చీరల పంపిణీ



---- విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 16-అభిరుచి మదు సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం చీరల పంపిణీ చేశారు. శనివారం భారతీయ జనతా పార్టీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో చీరల పంపిణీలో భాగంగా గోస్పాడు మండలంలోని గోస్పాడు ఎస్ కూలూరు చాపిరేవుల పాండురంగాపురం బాబుజి నగర్ కానాలపల్లి విశ్వ నగర్ దేవ నగర్ వీసీ కాలనీ నూనెపల్లి సాదిక్ నగర్ ఏకలవ్య నగర్ ప్రాంతాలలో చీరలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల రూరల్ అధ్యక్షుడు గురుబ్రహ్మ గోస్పాడు మండల అధ్యక్షుడు మధు గోపాల్ బిజెపి సీనియర్ నాయకులు కొల్లి రామ సుబ్బారెడ్డి నూనెపల్లె బిజెపి నాయకులు నరసయ్య యాదవ్ మైనార్టీ నాయకురాలు హసీనా గోస్పాడు నాగేంద్ర ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా 19 మంది లబ్ధి దారులకు 29లక్షల 79వేలు

---ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 16-ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి శనివారం సంద్యాల నియోజకవర్గానికి సంబందించి 19 మంది లబ్ధి దారులకు 29లక్షల 79వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి చేతులమీదుగా అందజేశారు. లబ్ధిదారుల తరుపున సీఎం జగన్మోహన్రెడ్డి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ హాజరయ్యారు.మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ...ఆరోగ్యశ్రీ పథకం క్రింద వర్తించని వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి చికిత్సల కొరకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. నేడు 19 మంది లబ్ధిదారులకు 29లక్షల 79వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అడ్డగల్ల మల్లికార్జున, వైసిపి నాయకులు కానాల జగదీశ్వర్ రెడ్డి, కొత్తపల్లె బాల వెంకటరెడ్డి, చింతకుంట్ల భాస్కర్ రెడ్డి, పెద్దకొట్టాల శివ నాగిరెడ్డి దేవనగర్ భాష ఆంధ్ర మెడికల్ రమేష్, చాబోలు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన పొట్టి శ్రీ రాములు---

ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి

---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 16-తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన త్యాగధనుడు అమరజీవి పొట్టి శ్రీరాములు మనందరికి స్ఫూర్తి ప్రధాతగా నిలిచారని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. నేడు పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని నంద్యాల పట్టణం సంజీవనగర్లో ఏర్పాటు చేసిన వారి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటుగా మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నెరవాటి శిరీష, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహనీయుడు, ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. యువతలో పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని ప్రేరేపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అడ్డగళ్ల మల్లికార్జున, నిరవాటి రవి బెంగుమళ్ల శ్యామసుందర్ గుప్తా ఆంధ్ర మెడికల్ రమేష్ మరియు నంద్యాల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



# వాజేడు లో మద్యం సిండికెట్ కిక్కు

- దారి పొడగునా బెల్ట్ షాపుల దర్శనం
- చోద్యం చూస్తున్న ఆబ్కారీ శాఖ అధికారులు

ములుగు,ములుగు జిల్లా వాజేడు మండలంలో మద్యం షాపుల నిర్వాహకులకి ఆబ్కారీ శాఖ అధికారుల అండదండలు పుష్కళంగా ఉ ండటంతో మద్యం వ్యాపారుల ఇష్టానుసారం వ్యవహారిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.మండలంలో ఎప్పుడు లేనంతగా మద్యం షాపు నిర్వాహకుల ఆగడాలు మితిమీరి పోయాయని అధికారులు సైతం ముక్కున వేలు వేసుకుంటున్నారు.వాజేడు నుండి మద్యం ఒక్కో క్వాటర్, బీర్ల బాటిల్ పై 20 నుండి 30 రూపాయలు అధికంగా వసూల్ చేస్తూ ఛత్తిస్ ఘర్ రాష్ట్రానికి మద్యం తరలి వెళ్తున్న దాఖలాలు ఉన్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు నిమ్మకి నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నారు.మద్యం షాపుల యజమానులు సిండికెట్ అవ్వడం వలన మద్యం షాపులని వారు నిర్ణయించిన సమయంలో తెరిచి వారికి ఇష్టమైన సమయంలో మూయడం మద్యం మొత్తం మండలంలోని బెల్ట్ షాపులకి తరలించడం వలన పేద, మధ్య తరగతి కుటుంబాలకి చెందిన మద్యం ప్రియులు ఒక్కో మద్యం బాటిల్ పై 30 నుండి 50 రూపాయలు అధికంగా చెల్లించి తాము కష్టపడి సంపాధించినదంత బెల్ట్ షాపులకే దారపోయాల్సి వస్తుందని ఈ కారణంగా వారి కుటుంబాల్లో గోడవలకి సైతం దారి తీస్తున్నాయి.వాజేడు మండలంలో మండపాక నుంచి మొదలు చంద్రుపట్ల వరకు దారి పొడగునా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలిసి రాత్రి పగలు అనే తేడా లేకుండా మద్యం అమ్మకాలు జరగడంతో మందుబాబుల కిక్కు ఎక్కువ అయి గొడవలు జరిగిన దాఖలాలు కూడా ఉన్నాయి.ఇప్పటికైనా నూతన తెలంగాణా ప్రభుత్వం బెల్ట్ షాపుల ను తొలగించి సంబంధిత శాఖాధికారులను తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మా తలుపులు తెరిచే ఉన్నాయి.. ఎక్కడికైనా వెళ్లే స్వేఛ్ఛ ఉంది: పశుపతి పరాస్



పాట్నా: తమ పార్టీ తలుపులు తెరిచే ఉన్నాయని రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ (ఆర్ఎల్జేపీ) చీఫ్, కేంద్ర మంత్రి పశుపతి పరాస్ అన్నారు. ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ తమకు ఉందని ఎన్డీయేను హెచ్చరించారు. బీహార్‌లో సీట్ల భాగస్వామ్య ఒప్పందంలో భాగంగా చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్)కు ఐదు సీట్లను బీజేపీ కేటాయించింది. దీనిపై పశుపతి పరాస్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ పార్టీ ఆర్ఎల్జేపీ కూడా ఎన్డీయేలో భాగమేనని తెలిపారు. ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడ్ని తాను గౌరవిస్తానని చెప్పారు.కాగా, తమ పార్టీకి బీజేపీ ప్రాధాన్యత ఇవ్వలేదని మీడియాలో వార్తలు వస్తున్నాయని పశుపతి పరాస్ తెలిపారు. దీనిపై తమ పార్టీ నేతలు చాలా అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు. 'బీజేపీ తుది జాబితా ప్రకటించే వరకు వేచి చూస్తాం. ఆ తర్వాత మాకు తగిన గౌరవం ఇవ్వకపోతే మేం స్వతంత్రులం. మా తలుపులు తెరిచే ఉన్నాయి. ఎక్కడికైనా వెళ్లడానికి మాకు స్వేచ్ఛ ఉంది' అని అన్నారు.మరోవైపు, 1977లో దళిత నేత రామ్ విలాస్ పాశ్వాన్ స్థాపించిన లోక్ జనశక్తి పార్టీ (ఎల్జేపీ) ఆయన మరణించిన ఏడాది తర్వాత 2021లో రెండుగా విడిపోయింది. రామ్ విలాస్ పాశ్వాన్ కుమారుడు, చిరాగ్ పాశ్వాన్ లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్)కు నేతృత్వం వహిస్తుండగా, రామ్ విలాస్ పాశ్వాన్ సోదరుడు పశుపతి పరాస్ రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ చీఫ్‌గా ఉన్నారు.

# బీఎస్పీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా

హైదరాబాద్: బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ (బీఎస్పీ)కి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుడ్‌బై చెప్పారు. బీఎస్పీ పార్టీ తెలంగాణ చీఫ్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు.'బహుజన్ సమాజ్ పార్టీని వీడాలని నిర్ణయించుకున్నాను. నా నాయకత్వంలో తెలంగాణలో ఇటీవల కాలంలో తీసుకున్న నిర్ణయాల (వాటికి ఎంత మంచి ప్రాముఖ్యత ఉన్నా) వల్ల బీఎస్పీ వంటి గొప్ప పార్టీ ఇమేజ్ దెబ్బతినడం నాకు ఇష్టం లేదు' అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 'ఎక్స్'లో పేర్కొన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో భేటీ కానున్నారు. ఇటీవల బీఆర్ఎస్-బీఎస్పీ పార్టీలు లోక్‌సభ ఎన్నికల కోసం పొత్తు ఖరారు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీఎస్పీకి రాజీనామా చేసిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు తెలుస్తోంది.బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తులో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలలోని నాగర్‌ర్నూల్‌తో పాటు హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల నుంచి బీఎస్పీ పోటీ చేస్తుందని ఆ పార్టీ తెలంగాణ చీఫ్‌గా ప్రవీణకుమార్ ప్రకటించారు. నాగర్‌కర్నూల్ స్థానం నుంచి స్వయంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్(ఆర్ఎస్‌పీ) ఎన్నికలో బరిలో దిగనున్నారని బీఎస్పీ ప్రకటించింది. ఇక హైదరాబాద్ స్థానం నుంచి ఎవరు పోటీ చేయాలన్నదానిపై బీఎస్పీ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇలాంటి తరుణంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్పీకి రాజీనామా చేయటం పార్టీకి పెద్ద షాక్ అని పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది.



# సెక్టార్ అధికారులు తమ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగివుండాలి-జిల్లా కలెక్టర్

ఖమ్మం,సెక్టార్ అధికారులు తమ విధులు, బాధ్యతల పట్ల పూర్తి అవగాహన కలిగివుండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘ నియమ, నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. సెక్టార్ అధికారుల విధులు మూడు అంచెలుగా వుంటాయని, పోలింగ్ కు 72 గంటల ముందు, పోలింగ్ కు ఒక రోజు ముందు, పోలింగ్ రోజున విధులు కీలకమని అన్నారు. సెక్టార్ అధికారులు వల్నరబులిటి మ్యాపింగ్ చేయాలన్నారు. వల్నరబులిటి గ్రూప్స్, ఎవరు చేస్తున్నారు గుర్తించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు చేయాలన్నారు. గడచిన ఎన్నికల్లో 10 శాతం కంటే తక్కువ పోలింగ్, 90 శాతం కంటే ఎక్కువ పోలింగ్ జరిగి, ఒకే అభ్యర్థికి 75 శాతం కంటే ఎక్కువ ఓట్లు పోలయిన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ ప్రక్రియ ఆగిన కేంద్రాలు, ఏఎస్ డి జాబితా అసాధారణంగా ఉన్న పోలింగ్ కేంద్రాలు ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వల్నరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లు స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఓటుహక్కు వినియోగించుకొనేలా నమ్మకం కలిగించాలన్నారు. సెక్టార్ అధికారులు గత ఎన్నికల్లో పోలింగ్ శాతం, జెండర్ రేషియో చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత రెండు ఎన్నికల్లో ఎంసిసి అతిక్రమణలపై దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు, ఒక సెక్టార్ అధికారికి గరిష్టంగా 12 పోలింగ్ కేంద్రాల కేటాయింపు ఉంటుందని, సెక్టార్ అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్ పై పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. సి-విజిల్ యాప్ పై విస్తృత ప్రచారం కల్పించి, పెద్దఎత్తున యువత తో యాప్ డౌన్లోడ్ చేయించాలన్నారు. 1950 కాల్ సెంటర్ పై విస్తృత ప్రచారం చేయాలన్నారు. స్థానిక యువతతో సమావేశాలు ఏర్పాటుచేసి, వారికి అవగాహనతో పాటు చైతన్యం కల్పించాలన్నారు. ఇవిఎం ల రవాణా చాలా2జాగ్రత్తగా చేయాలన్నారు. ఇవిఎం ల రవాణాను జిపిఎస్ ఉన్న క్లోస్డ్ వాహనంలోను, ఎస్కార్ట్ తోపాటు చేపట్టాలన్నారు. సెక్టార్ అధికారులు హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే పై అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, అప్రమత్తంగా వుంటూ, సమర్థవంతంగా నిర్వర్తించాలని అయన తెలిపారు.

# మరణాన్ని సైతం చిరునవ్వుతో స్వీకరించిన వ్యోమగామి కల్పన చావ్లా

-నేడు ఆమె జయంతి

1997 లో అంతరిక్ష యానం చేసిన కల్పనా చావ్లా అంతరిక్ష యానం చేసిన మొదటి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించారు. అప్పుడీమె 376 గంటల పాటు అంతరిక్షంలో గడిపారు. భూమి చుట్టూ 252 సార్లు పరిభ్రమించి 6.5 మిలియన్ మైళ్ళు అంతరిక్ష యానం చేశారు. కల్పన అంటే సంస్కృతం లో అర్థం "ఊహ". ఈమెకి ఆకాశంలో విహరించాలనే అభిరుచి, విమాన చోదకంలో మార్గదర్శక పైలట్ మరియు వ్యాపారవేత్త అయిన జే.ఆర్.డి.టాటా నుంచి వచ్చింది. రెండవసారి అంతరిక్ష యానాన్ని చేసే అవకాశం కూడ ఆమెకు లభించింది.



2003, జనవరి 16 న ఎస్‌టిఎస్-17 కొలంబియా స్పేస్ షటిల్ లో 16 రోజుల అంతరిక్ష పరిశోధనకు అంతరిక్షంలోకి వెళ్లడానికి నిర్ణయం జరిగింది. 2003, జనవరి 16 న రెండోసారి అంతరిక్షం లోకి వెళ్ళే ముందు కల్పనా చావ్లా విలేకరులతో మాట్లాడారు. "భారతదేశంలో మొట్టమొదటి విమానాన్ని నడిపిన జె.ఆర్.డి.టాటా యే నాకు స్ఫూర్తి, అందుకనే ఏరోనాటిక్స్ ఇంజనీరింగ్ ను కెరీర్ గా తీసుకున్నా" అని చెప్పారు. భారత మహిళలకు మీరిచ్చే సందేశమేమిటని అడిగితే..... "ఏదో ఒకటి చేయండి, కానీ దాన్ని మీరు మనఃస్ఫూర్తిగా చేయాలనుకోవాలి. ఎందుకంటె ఏదైనా పనిని కేవలం ఒక లక్ష్యం కోసం చేయడం కాక,... దానిలో లీనమై అనుభవించాలి" అని చెప్పారు. కొలంబియా వ్యోమనౌక విపత్తు ఫిబ్రవరి 1, 2003 లో చనిపోయిన ఏడుగురి బృందం లో ఈమె కూడా ఒకరు. కల్పనా చావ్లా, భారత దేశం లో హర్యానా లోని కర్నాల్ అనే ఊరులో ఒక పంజాబీ కుటుంబం లో మార్చి17, 1962 లోపుట్టారు.తండ్రి బనారసీలాల్ చావ్లా .సోదరుడు సంజయ్ చావ్లా కమర్షియల్ పైలట్ కావాలని కలలు కనేవాడు. తన గదిలో విమానాల బొమ్మలుంచేవాడు. అవి కల్పనలో స్ఫూర్తిని రగిలించాయి.పంజాబ్ ఇంజరీరింగ్ కాలేజీ లో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చేశారు. 1982 లో ఈమె అమెరికా వెళ్లి అక్కడ "ఏరోస్పేస్ ఇంజనీరింగ్" లో మాస్టర్ ఆఫ్ సైన్సు డిగ్రీని, అర్లింగ్టన్ లో ఉన్న టెక్సాస్ విశ్వవిద్యాలయం నుంచి 1984 లో పొందారు.1986 లో, చావ్లా రెండవ మాస్టర్ ఆఫ్ సైన్సు డిగ్రీని మరియు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లో పిహెచ్ .డి ని బౌల్డర్ లో ఉన్న కోలోరాడో విశ్వవిద్యాలయం నుంచి పొందారు.ఆమె 1983 లో విమానయాన శిక్షకుడు మరియు విమాన చోదక శాస్త్ర రచయిత ఐన జీన్-పియర్ హారిసన్ ను వివాహం చేసుకున్నారు. చావ్లా పోయింతర్వాత పంజాబ్ ఇంజనీరింగ్ కాలేజీ లోని ఆడపిల్లల హాస్టల్ కు కల్పనా చావ్లా అని పేరు పెట్టారు. నాసా ఒక సూపర్ కంప్యూటర్ ని కల్పనా కి అంకిత మిచ్చింది.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టు బీజేపీ, కాంగ్రెస్ కుట్ర : మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి

మెదక్ : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టును వ్యతిరేకిస్తూ మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం రాందాస్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ దగ్గర అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈడీ డౌన్ డౌన్ అంటూ, ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం.. దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కవిత అరెస్టు అప్రజాస్వామికం, అక్రమం, అనైతికం అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కవిత అక్రమ అరెస్టుపై పిటిషన్ వేస్తాం. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా కావాలనే నిన్న అరెస్ట్ చేశారు. ఈ అరెస్టును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. న్యాయపరంగా పోరాడతాం అని పేర్కొన్నారు. మాకు పోరాటాలు కొత్తకాదు. మా పార్టీ పుట్టిందే ఉద్యమంలో అని స్పష్టం చేశారు. ఎంపీ ఎలక్షన్ల నేపథ్యంలో కుట్రపూరితంగా కవితను అరెస్టు చేయడం జరిగింది. ఈ రోజు ఎలక్షన్ నోటిఫికేషన్ వస్తుందని కావాలనే కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని కవితను అక్రమంగా అరెస్టు చేశారు. ఎన్ని కుట్రలు చేసిన, ఎన్ని అరెస్టులు చేసిన ఎంతమంది ఈడీలు, మోడీలు వచ్చినా భయపడేది ఏమి లేదు అని అన్నారు. కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మెదక్, హవేళిఘన పూర్ మండలం, రామాయంపేట పట్టణం పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, నాగరాజ్, మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్, వసంత్ రాజ్, నర్వ లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, బొందుల కృష్ణ,కిష్టయ్య,చంద్రం, శ్రీహరి, బాలరాజు కిషన్, మెహన్, సాయిలు, లింగం,సతీష్ రావు, రామచంద్ర రెడ్డి, సాయ గౌడ్, యామి రెడ్డి, రమేష్ ఫుల్ సింగ్,కిరణ్ జుబేర్, చాంద్ పాషా, పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కంటోన్మెంట్ ఉప ఎన్నికలో పోటీ చేస్తా..

లాస్య నందిత సోదరి నివేదిత



,హైదరాబాద్: కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సోదరి నివేదిత తెలిపారు. శనివారం కార్యకర్తలు, అభిమానులతో సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని ఆమె వెల్లడించారు.క్యార్యకర్తలు, కంటోన్మెంట్ ప్రజల కోరిన తర్వాతే పోటీ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. నాన్న సాయన్నను, చెల్లి లాస్యనందితను ఆదరించినట్లుగానే కంటోన్మెంట్ ప్రజలు తనను ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నానన్నారు. త్వరలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను కలిసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు.కాగా, ఫిబ్రవరి 23న హైదరాబాద్‌లోని అవుటర్ రింగు రోడ్డు(ఓఆర్ఆర్) పై జరిగిన రోడ్డు ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి లోక్‌సభ ఎన్నికలతో పాటే ఉప ఎన్నికను ఎన్నికల కమిషన్ (ఈసీ) నిర్వహించనుంది. ఉప ఎన్నికలో పోటీకి లాస్య నందిత సోదరి ముందుకు రావడంతో బీఆర్ఎస్ కూడా ఆమెకే టికెట్ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది.

# కేఎస్ ఈశ్వరప్ప కీలక నిర్ణయం.. మోదీకి వ్యతిరేకం కాదు



రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో షిమోగా నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని మాజీ డిప్యూటీ సీఎం, బీజేపీ సీనియర్ కార్యకర్త కేఎస్ ఈశ్వరప్ప తెలిపారు.తన కుమారుడు కేఈ కాంతేశ్‌కు హవేరీ టికెట్ దక్కకపోవడంతో బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు బీఎస్ యడ్యూరప్పపై ఈశ్వరప్ప మండిపడ్డారు.వంశపారంపర్య రాజకీయాలకు వ్యతిరేకంగా, హిందుత్వ కోసం పోరాడతానని ఈశ్వరప్ప పేర్కొన్నారు. ఇది ప్రధాని మోదీకి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. షిమోగా మద్దతుదారులతో దాదాపు రెండు గంటలపాటు సమావేశమైన అనంతరం ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు.బీజేపీ పార్టీని, దాని సిద్ధాంతాలను కాపాడటానికి ఈ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి సన్నద్ధమైనట్లు, నరేంద్ర మోదీని మరో సారి ప్రధానిని చేసేందుకు నేను చేస్తున్న పోరాటమని ఈశ్వరప్ప అన్నారు. ప్రస్తుతం ఈ చర్యకు పూనుకోవడం వల్ల బీజేపీ తనకు నోటీసు ఇచ్చే అవకాశం ఉ ంది లేదా పార్టీ నుంచి బహిష్కరించే అవకాశం కూడా ఉందని ఆయన పేర్కొన్నారు.లోక్‌సభ ఎన్నికల్లో నేను గెలిస్తే.. తప్పకుండా బీజేపీకి మద్దతు ఇస్తానని ఆయన అన్నారు. అయితే బీజేపీ అభ్యర్థి యడియూరప్ప కుమారుడు, సిట్టింగ్ ఎంపీ బీ వై రాఘవేంద్ర మరోసారి షిమోగా స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. అయితే ఇక్కడ ఎవరు గెలుస్తారనేది త్వరలోనే తెలుస్తుంది.

# ఆ నగదు..బీఆర్ఎస్ అవినీతికి నిదర్శనం

ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ,రాజన్న సిరిసిల్ల జిల్లా. పార్లమెంట్ ఎన్నికల నగరా మోగక ముందే బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ కు చెందిన హోటల్ లో ఆరు కోట్ల రూపాయలు అర్ధరాత్రి దొరకడం, ఆ పార్టీ ప్రభుత్వంలో ఉ న్నప్పుడు చేసిన అవినీతికి నిదర్శనమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. తన నివాసంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులైన వినోద్ కుమార్ కెసిఆర్ కు అత్యంత సన్నిహితుడని, వినోద్ కుమార్ కు సంబంధించిన హోటల్లో దొరికిన నగదు పై కేసీఆర్ సమాధానం ఇవ్వాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఆ పార్టీకి వరంగా మారిందని, తెలంగాణ ప్రజల నుండి దోచుకున్న డబ్బులను మహారాష్ట్రలో బిల్డింగులు కొనుగోలు చేశారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ అవినీతి అక్రమాలను ప్రజలు గమనించి కర్రు కాల్చి వాత పెట్టారని, ఎన్నికల్లో సైతం ఆ పార్టీకి పరాభవం తప్పదన్నారు.

# కూకట్ పల్లిలో ఈటల ప్రచారం

కూకట్ పల్లి ,తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి కూకట్ పల్లి నియోజకవర్గం పుట్టినిల్లు లాంటిదని అన్నారు మల్కాజ్గిరి బీజేపీ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్. నేడు కూకట్ పల్లి నియోజకవర్గంలోని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పార్టీ కార్యాలయానికి హాజరై కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. నిన్న నిర్వహించిన మోడీ ర్యాలీని చూసి యావత్ తెలంగాణ అంతా ఒక్క తాటిపై నిలిచిందని స్పష్టమైనదని అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి అత్యధిక ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసారి కూడా జరగబోయే ఎన్నికల్లో మోడీ ప్రధానమంత్రి కావాలి అని ప్రజలు కోరుకుంటున్నారని తెలియజేశారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఈసారి బిజెపి జెండా ఎగరవేస్తామని తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం నుండి తమ పూర్తి మద్దతు ఉంటుందని నియోజకవర్గం ఇంఛార్జ్ కాంతారావు తెలిపారు..

## అభ్యర్థుల జాబితా చరిత్రలో నిలిచిపోయే ఘట్టం

మెదటిపేజీ తరువాయి...

అక్కచెల్లెమ్మలకు ఇవ్వగలిగాం. లాస్ట్ టైమ్ కన్నా బెటర్‌గా చేశాం, 19ఇస్తే ఈసారి 24 దాకా తీసుకుపోగలిగాం. ఇది కూడా ఒక విశేషం అనే చెప్పాలి. వచ్చే ఎన్నికలు వచ్చేటప్పటికి ఇంకా పెద్ద సంఖ్యలో నంబర్లు ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది. ఏకంగా 77 శాతం మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు.. గ్రాడ్యుయేట్లు, ఆపై చదువులు చదివిన వారు.ఎమ్మెల్యేలకు సంబంధించి 175 మంది ఎమ్మెల్యేల కు గానూ75 శాతం గ్రాడ్యుయేట్లు, ఆ పై చదువులు చదివిన వారిని మనం ఎంపిక చేయగలిగాం. మైనార్టీలకు ఇంతకు ముందు 5 స్థానాలిస్తే ఇవాళ 7 స్థానాలకు పెంచగలిగాం. మొత్తం మీద 50 శాతం నా నా నా అని పిలుచుకుంటూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇవ్వడం చరిత్రలో నిలిచిపోతుందని చెబుతున్నా.ఈ ఎన్నికల్లో దాదాపు 81 స్థానాల్లో ఎమ్మెల్యేల మార్పు, 18 ఎంపీ స్థానాల మార్పు జరిగింది. దాదాపుగా 50 శాతం స్థానాల్లో మార్పులు చేశాం. ఇది కూడా చరిత్రలో నిలిచిపోయే ఘట్టమే. ఈ స్థాయిలో మార్పులు చేయగలిగిన ధైర్యం ఎవరికీ ఉండకపోవచ్చేమో. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ధైర్యం ఉందని, ప్రజల మీద ఆ మేరకు నమ్మకం ఉందని కూడా చెప్పడానికి సంతోషపడుతున్నాని జగన్ వివరించారు. మార్పు కాబడిన వారికి, టికెట్ రాని వారికి మనస్ఫూర్తిగా చెబుతున్నా. రాబోయే రోజుల్లో దేవుడి దయతో, ప్రజలందరి ఆశీస్సులతో మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాళ్లందరికీ సముచిత స్థానం ఇస్తూ ఏదో ఒక రూపంలో దగ్గరకు తీసుకునే కార్యక్రమం జరుగుతుందని వాళ్లందరికీ భరోసా ఇస్తున్నా. కనీవినీ ఎరుగని విప్లవాత్మక మార్పులతో ఈ ఐదు సంవత్సరాల పాలన జరిగింది. రూ.2.70 లక్షలకోట్లు నేరుగా బటన్ నొక్కడం, ఎక్కడా లంచాలు, వివక్ష లేకుండా నేరుగా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి డబ్బులు వెళ్లి పోవడం జరిగిందని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇది ఎప్పుడూ చూడలేదు. ఎప్పుడూ జరగని ఘట్టం. లంచాలు లేకుండా ఇవ్వడం సాధ్యమేనా? వివక్ష లేకుండా ఇవ్వగలుగుతారా? అనే పరిస్థితి నుంచి కాదు.. ఇది సాధ్యమే అని 5 సంవత్సరాల పరిపాలనలో గ్రామ స్థాయిలో గ్రామ సచివాలయాలు, 50-60 ఇళ్లకు వాలంటీర్ వ్యవస్థ తీసుకుని రావడం, వీటన్నిటి ద్వారా పారదర్శకత, లంచాలు, వివక్షకు చోటు లేని వ్యవస్థ ద్వారా రూ.2.70 లక్షల కోట్లు అక్కచె÷-లలెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి వెయ్యడం అనేది దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విషయంగా గుర్తుండిపోతుందన్నారు. ఈ ఒక్కటే కాకుండా గ్రామాలు మారాయి, గ్రామాల్లో పరిస్థితులుమారాయి,స్కూళ్లు, ఆస్పత్రులు బాగుపడ్డాయి. వ్యవసాయం బాగుపడింది. ఉమెన్ ఎంపవర్ మెంట్ జరిగింది. సామాజిక న్యాయం అన్నది మాటలకు కాదు.. మొట్టమొదటిసారిగా సాధ్యమే అని చేసి చూపించిన ప్రభుత్వంగా ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడగలిగిందని చెప్పడానికి గర్వపడుతున్నా. వీటన్నిటివల్ల ప్రస్ఫుటమైన మార్పులు ప్రతి గ్రామంలో కనిపిస్తున్నాయి. ఈ మార్పులన్నింటి వల్ల దేవుడి ఆశీస్సులతో మళ్లీ 2-3 నెలల్లో కచ్చితంగా ప్రమాణ స్వీకారం చేస్తాం. సామాజిక న్యాయం అన్నది ఇంకా గొప్ప స్థాయిలోకి తీసుకుని పోయే అడుగులు కూడా వేస్తాం అని చెబుతూ అందరితో సెలవు తీసుకుంటున్నాఅని జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మాన ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితా

- దవులూరి దొరబాబు రాజోలు (ఎస్సీ) - గొల్లపల్లి సూర్యారావు కొత్తపేట - చిర్ల జగ్గిరెడ్డి ముమ్మిడివరం - పొన్నాడ వెంకట సతీశ్ కుమార్ రామచంద్రపురం - పిల్లి సూర్య ప్రకాశ్ అమలాపురం (ఎస్సీ) - పినిపే విశ్వరూప్ పి.గన్నవరం - విప్పర్తి వేణుగోపాల్ మండపేట - తోట త్రిమూర్తులు అనపర్తి - డా॥ సత్య సూర్యనారాయణ రెడ్డి గోపాలపురం (ఎస్సీ) - తానేటి వనిత రాజానగరం - జక్కంపూడి రాజా నిడదవోలు - గెడ్డం శ్రీనివాసనాయుడు రాజమండ్రి సిటీ - మార్గాని భరత్‌రామ్ రాజమండ్రి రూరల్ - చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ కొవ్వూరు (ఎస్సీ) - తలారి వెంకటరావు నరసాపురం - ముదునూరి నాగరాజ వరప్రసాదరాజు భీమవరం - గ్రంథి శ్రీనివాస్ ఆచంట - చెరుకువాడ శ్రీరంగనాథ రాజు తణుకు - కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఉండి - పీవీఎల్ నరసింహరాజు తాడేపల్లిగూడెం - కొట్టు సత్యనారాయణ పాలకొల్లు - గూడాల శ్రీహరి గోపాలరావు ఒతలపూడి (ఎస్సీ) - కంభం విజయరాజు నూజివీడు - మేకా వెంకట ప్రతాప అప్పారావు దెందులూరు - కొఠారు అబ్బయ్య చౌదరి కైకలూరు - దూలం నాగేశ్వరరావు పోలవరం (ఎస్టీ) - తెల్లం రాజ్యలక్ష్మి ఏలూరు - ఆళ్ల నాని ఉంగుటూరు - పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) పామర్రు (ఎస్సీ) - కైలే అనిల్ కుమార్ అవనిగడ్డ - సింహాద్రి రమేశ్ బాబు మచిలీపట్నం - పేర్ని సాయికృష్ణ మూర్తి (కిట్టు) పెడన - ఉప్పాల రమేశ్ గుడివాడ - కొడాలి నాని గన్నవరం - వల్లభనేని వంశీ మోహన్ పెనమలూరు - జోగి రమేశ్ నందిగామ (ఎస్సీ) - మొండితోక జగన్మోహనరావు తిరువూరు (ఎస్సీ) - స్వామిదాస్ విజయవాడ ఈస్ట్ - దేవినేని అవినాశ్ విజయవాడ వెస్ట్ - షేక్ అసిఫ్ విజయవాడ సెంట్రల్ - వెలంపల్లి శ్రీనివాస్ జగ్గయ్యపేట - సామినేని ఉదయభాను మైలవరం - సర్నాల తిరుపతి రావు తాడికొండ (ఎస్సీ) -ేకతోటి సుచరిత పత్తిపాడు (ఎస్సీ) - బాలసాని కిరణ్‌కుమార్ తెనాలి - అన్నాబత్తుని శివకుమార్ పొన్నూరు - అంబటి మురళి గుంటూరు వెస్ట్ - విడదల రజని మంగళగిరి - మురుగుడు లావణ్య గుంటూరు ఈస్ట్ - షేక్ నూర్ ఫాతిమా పెద్దకూరపాడు - నంబూరు శంకర్రావు వినుకొండ - బొల్లా బ్రహ్మయ్యనాయుడు సత్తెనపల్లి - అంబటి రాంబాబు గురజాల - కాసు మహేశ్ రెడ్డి చిలకలూరిపేట - కావటి శివనాగ నోహర్‌నాయుడు నరసరావుపేట - డా॥ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాచర్ల - పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రేపల్లె - రేవూరి గణేశ్ బాపట్ల - కోన రఘుపతి వేమూరు(ఎస్సీ) - వరికూటి అశోక్ బాబు సంతనూతలపాడు (ఎస్సీ) - మేరుగ నాగార్జున అద్దంకి - పాణెం చిన్న హనిమిరెడ్డి పర్చూరు - ఎడం బాలాజీ చీరాల - కరణం వెంకటేశ్

మెదటిపేజీ తరువాయి...

దర్శి - డా॥ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి యర్రగొండపాలెం (ఎస్సీ) - తాటిపర్తి చంద్రశేఖర్ గిద్దలూరు - కుందూరు నాగార్జునరెడ్డి ఒంగోలు - బాలినేని శ్రీనివాసరెడ్డి (వాసు) కొండపి (ఎస్సీ) - ఆదిమూలపు సురేష్ కనిగిరి - దద్దాల నారాయణయాదవ్ మార్కాపురం - అన్నా రాంబాబు కందుకూరు - బుర్రా మధుసూదన్ యాదవ్ కావలి - రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి కోవూరు - నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నెల్లూరు సిటీ - మహమ్మద్ ఖలీల్ అహ్మద్ నెల్లూరు రూరల్ - ఆదాల ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి - మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆత్మకూరు - మేకపాటి విక్రమ్ రెడ్డి సర్వేపల్లి - కాకాని గోవర్ధన్ రెడ్డి గూడూరు(ఎస్సీ) - మేరిగ మురళీధర్ శ్రీకాళహస్తి - బియ్యపు మధుసూదన్‌రెడ్డి సూళ్లూరుపేట (ఎస్సీ) - కిలివేటి సంజీవయ్య వెంకటగిరి - నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తిరుపతి - భూమన అభినయ్‌రెడ్డి సత్యవేడు - నూకతోటి రాజేశ్ కుప్పం - కేజే భరత్ పలమనేరు - ఎన్.వెంకటే గౌడ చంద్రగిరి - ెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గంగాధర నెల్లూరు (ఎస్సీ) - కలతూరు కృపాలక్ష్మి నగరి - ఆర్‌కే రోజా పూతలపట్టు - డాక్టర్ సునీల్‌కుమార్ చిత్తూరు - ఎం. విజయానందరెడ్డి మదనపల్లె- నిషార్ అహ్మద్ పుంగనూరు - పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీలేరు - చింతల రామచంద్రారెడ్డి తంబళ్లపల్లె - పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి రాజంపేట - ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి కోడూరు (ఎస్సీ) - కె.శ్రీనివాసులు రాయచోటి - గడికోట కాంత్‌రెడ్డి జమ్మలమడుగు - డా॥ మూలే సుధీర్‌రెడ్డి కడప - అంజద్‌బాషా బద్వేలు (ఎస్సీ) - డా॥దాసరి సుధ పులివెందుల - వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కమలాపురం - రవీంద్రనాథ్‌రెడ్డి మైదుకూరు - రఘురామిరెడ్డి ప్రొద్దుటూరు - రాచమల్లు వప్రసాద్‌రెడ్డి కోడుమూరు (ఎస్సీ) - ఆదిమూలపు సతీశ్ ఆదోని - వై.సాయి ప్రసాద్‌రెడ్డి కర్నూలు - ఎండీ ఇంతియాజ్ మంత్రాలయం - వై. బాలనాగిరెడ్డి ఎమ్మిగనూరు -ుట్టారేణుక పత్తికొండ - కంగాటి శ్రీదేవి ఆలూరు - బి. విరూపాక్షి నందికొట్కూరు (ఎస్సీ) - డాక్టర్ దారా సుధీర్ బనగానపల్లి - కాటసాని రామిరెడ్డి ఆళ్లగడ్డ - గంగుల బ్రిజేంద్రరెడ్డి (నాని) శ్రీశైలం - శిల్పా చక్రపాణిరెడ్డి నంద్యాల - శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పాణ్యం - కాటసాని రాంభూపాల్‌రెడ్డి డోన్ - బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కదిరి - బీఎస్ మక్బూల్ అహ్మద్ పుట్టపర్తి - దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హిందూపురం - టీఎన్. దీపిక ధర్మవరం - కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి పెనుకొండ - కేవీ ఉషశ్రీ చరణ్ మడకశిర - ఈర లక్కప్ప రాప్తాడు - తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి

శింగనమల (ఎస్సీ) - మన్నెపాకుల వీరాంజనేయులు తాడిపత్రి - కేతిరెడ్డి పెద్దారెడ్డి అనంతపురం అర్బన్ - అనంత వెంకటరామిరెడ్డి గుంతకల్లు - వై. వెంకటరామిరెడ్డి ఉరవకొండ - వై. విశ్వేశ్వరరెడ్డి కల్యాణదుర్గం - తలారి రంగయ్య రాయదుర్గం - మెట్టు గోవిందరెడ్డిఎంపీ అభ్యర్థులు వీళ్లే... అరకు - తనూజ రాణి శ్రీకాకుళం - పేరాడ తిలక్ విజయనగరం - బెల్లాన చంద్రశేఖర్ విశాఖపట్నం - బొత్స ఝాన్సీ కాకినాడ - చలమలశెట్టి సునీల్ అమలాపురం - రాపాక వరప్రసాద్ రాజమండ్రి - గూడూరు శ్రీనివాసరావు నరసాపురం - ఉమాబాల ఏలూరు - కారుమూరి సునీల్‌కుమార్ మచిలీపట్నం - సింహాద్రి చంద్రశేఖర్‌రావు విజయవాడ - కేశినేని శ్రీనివాస్ గుంటూరు - కిలారి వెంకట రోశయ్య నరసరావుపేట - పోలుబోయిన అనిల్‌కుమార్ బాపట్ల - నందిగం సురేశ్ ఒంగోలు - చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నంద్యాల - పోచా బ్రహ్మానందరెడ్డి కర్నూలు - బీవై రామయ్య అనంతపురం - మాలగుండ్ల శంకర నారాయణ హిందూపురం - జోళదరాశి శాంత కడప - వైఎస్ అవినాశ్ రెడ్డి నెల్లూరు - విజయసాయి రెడ్డి తిరుపతి - మద్దిల గురుమూర్తి రాజంపేట - పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి చిత్తూరు - ఎన్ రెడ్డప్ప

## జగన్ పాలనకు కౌంట్ డౌన్ ప్రారంభం

మెదటిపేజీ తరువాయి...

బీజేపీ, జనసేన పార్టీలు పొత్తుతో వెళ్తున్నాయని అన్నారు. నేడు లీగల్ సమావేశాలు పెట్టుకుని పోరాటం చేసే పరిస్థితి ఉందన్నారు. తన పైనే ఎన్ని కేసులు పెట్టారో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. అసలు ఎప్పుడు ఎక్కడ కేసు నమోదు అయ్యిందో తెలియదని చెప్పారు. ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని అడిగి తనపై నమోదైన కేసులు తెలుసు కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థ వల్లే నేటికీ న్యాయం బతుకుతుందని అన్నారు. పాలన, రాజకీయ, మీడియా వ్యవస్థలను న్యాయ వ్యవస్థ గాడిలో పెడుతుందని చెప్పారు. తనను అక్రమంగా అరెస్టు చేయడంతో నిద్రలేని రాత్రులు గడిపానని చెప్పారు. న్యాయ వాదులపై కూడా అన్యాయంగా కేసులు పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టుకు వెళ్లి పరిస్థితిని వివరించి కేసులు కొట్టించుకునేలా చేశారని చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని దారుణాలు చేశారో చూశాం. అభ్యర్థులను భయపెట్టి విత్ డ్రా చేయించారు. గెలిచిన వారిని కూడా ఓడినట్లు అధికారులతో ప్రకటించారు. ఈ చేతకాని సీఎం జగన్‌రెడ్డి దుర్మార్గపు ఆలోచనలతో రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఈ ఉన్మాది నుంచి రాష్ట్రాన్ని కాపాడటానికి న్యాయవాదులు కూడా సంఘటితం కావాలి. మన పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోండి. ప్రజలకు వాస్తవాలు వివరించి రాష్ట్రానికి మేలు చేయడంలో భాగస్వామ్యం కావాలి. న్యాయవాదులకు ఇచ్చిన హామీలు జగన్ అమలు చేయలేదు. మేము అధికారంలోకి వస్తే 'న్యాయమిత్ర పేరుతో ఏడు వేల రూపాయలు ఇస్తాం. జగన్ రూ. వంద కోట్లు ఇస్తా అని, రూ. ఇరవై కొట్లు ఇచ్చారు. మేము రూ. వంద కోట్లు న్యాయవాదులకు ఇచ్చి తీరుతాం. మెడికల్ కోసం రూ. ఐదు లక్షలు, యాక్సిడెంట్ పాలసీ రూ. పది లక్షల ప్రీమియం ప్రభుత్వం చెల్లిస్తుంది. అర్హులైన న్యాయ వాదులకు తప్పకుండా ఇంటి స్థలం ఇస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అని దుర్మార్గపు చట్టం జగన్ తెచ్చాడు. దుర్మార్గుడు చేతిలో పాలన ఉంటే ఎంత దారుణమో... ఏపీపీఎస్సీ తీరు నిదర్శనం. రెండు సార్లు వ్యాల్యూషన్ చేసినా కోర్టు కొట్టేసిం దంటే జగన్ చేతకానిపాలనను అర్థం చేసుకోండి. నాతో కలిసి పోరాటం చేసే వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది. నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణంరాజుని వదలకుండా జగన్ ఇబ్బందులు పెట్టారు. అతని కోసం జాగారం చేసి కాపాడాం...లేకుంటే చంపేసేవారు. మన రాష్ట్రాన్ని కాపాడటంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించాలి. మీలాంటి వాళ్లు చెప్పే మాటలు ప్రజలకు మరింత చేరువ అవుతాయి. మేధావులు అందరూ ఐక్యంగా బయటకి రండి.. రాష్ట్రం కోసం పని చేయండి. మన దేశం, మన రాష్ట్రం అభివృద్ధిలో ముందు ఉండాలి. ప్రపంచానికి మన దేశం ఆదర్శం, దేశానికి మన రాష్ట్రం ఆదర్శంగా ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేయాలంటే ఈ మూడు పార్టీలతోనే సాధ్యం. ప్రతిరోజూ ప్రచారం కోసం కొంత సమయం కేటాయించి మార్పులో భాగస్వామ్యం కావాలి. టైటిల్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌ను మేము తప్పకుండా రద్దు చేస్తాం అని చంద్రబాబు తెలిపారు.

# ఆ 16 సీట్లపై తీవ్ర ఒత్తిడి

విజయవాడ, మార్చి 16 ఎన్నడూ లేనట్లు టీడీపీ చరిత్రలోనే తొలిసారి ఎన్నికల షెడ్యూల్ ముందే అభ్యర్థులను ప్రకటించారు చంద్రబాబు. పొత్తులు, సీట్ల సర్దుబాటు అన్నీ కొలిక్కి తెచ్చేశారు. పోటీ చేద్దామనుకున్న 144 సీట్లలో 128 అభ్యర్థుల పేర్లను ముందే ప్రకటించడం ఓ రికార్డు కాగా.. ఇంకా బ్యాలెన్స్ ఉన్న 16 సీట్లే అధినేతకు తలనొప్పిగా మారాయని అంటున్నారు. ఈ 16 సీట్లలో చంద్రబాబు లెక్క ఒకటైతే అక్కడ స్థానిక లీడర్లు ఇంకో లెక్కలు వేస్తుండటం చికాకుగా మారిందట.

తెలుగుదేశం పార్టీలో రెండో జాబితా విడుదలైన తర్వాత లెక్కలన్నీ మారుతున్నట్లు కనిపిస్తోంది. పొత్తుల్లో భాగంగా కీలకమైన స్థానాలను మిత్రపక్షాలకు వదిలేయడాన్ని జీర్ణించుకోలేకపోతున్న పసుపు దండు.. ఓవైపు అగ్గి పుట్టిస్తుండగా.. మరోవైపు సీట్లు దక్కని సీనియర్లు భవిష్యత్తు వ్యూహాలతో పార్టీకి డేంజర్ సిగ్నల్స్ ఇస్తున్నట్లు చెబుతున్నారు.తొలి, మలి జాబితాలో సీట్లు దక్కని సీనియర్లు గంటా శ్రీనివాసరావు, కళా వెంకట్రావు, దేవినేని ఉమా, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో పాటు వైసీపీ నుంచి టీడీపీలో చేరిన మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం, వసంత కృష్ణ ప్రసాద్ రాజకీయ భవిష్యత్తుపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్రలోని సీనియర్ నేతలైన కళావెంకట్రావు, గంటా శ్రీనివాసరావుతో పాటు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మహిళా నేత గౌతు శిరీషకు టికెట్ ప్రకటించలేదు.మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు సీటుపై కొంత ఊగిసలాట నడుస్తుండగా.. ఎలాగైనా భీమిలిలో పోటీ చేయాలనే ఉద్దేశంతో ఆయన జనసేన నుంచి భీమిలి టికెట్ తెచ్చుకోవాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. గంటా పోటీపై చంద్రబాబు పట్టిన పట్టు వీడటం లేదని తెలుస్తోంది. అయితే చీపురుపల్లి లేదంటే పార్టీకి సేవ చేయాలని చంద్రబాబు తెగేసి చెబుతుండటంతో.. గంటా ప్రత్యామ్నాయం వెతుకున్నట్లు తెలుస్తోంది.ఇక మరో సీనియర్ నేత కళా వెంకటరావుతోపాటు ఆయన సోదరుడి కుమారుడైన విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున టికెట్‌పైనా హైడ్రామా కొనసాగుతోంది. ఎచ్చెర్ల టికెట్‌ను కళా ఆశిస్తుండగా, స్థానికంగా ఆయనకు పార్టీలో తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నారు. ఇదే సమయంలో విజయనగరం ఎంపీగా పోటీ చేయమని పార్టీ ప్రతిపాదిస్తుండటంతో తర్జనభర్జన పడుతున్నారు కళా వెంకటరావు. గత రెండు రోజులుగా సన్నిహితులతో చర్చిస్తున్న కళా.. ఎచ్చెర్ల సీటు కోసం అధినేత చంద్రబాబుపై ఒత్తిడి చేస్తున్నారు.ఇదే సమయంలో నాగార్జున సీటుపైనా ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ పరిస్థితుల్లో విజయనగరం ఎంపీ, చీపురుపల్లి, ఎచ్చెర్ల అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల ఎంపిక టీడీపీకి కత్తిమీద సాములా తయారైందంటున్నారు. చీపురుపల్లిలో గెలిచే అభ్యర్థిని బరిలోకి దించడం ద్వారా ఉత్తరాంధ్రలో సీనియర్ మంత్రి బొత్స ఆధిపత్యానికి బ్రేక్ వేయాలని ప్లాన్ చేస్తున్నారు చంద్రబాబు. దీనికి ఇద్దరు సీనియర్ నేతలు ఎంతవరకు సహకరిస్తారో వేచి చూడాల్సి వుంది.ఇక కీలమైన కృష్ణా, నెల్లూరు జిల్లాల్లో ఇద్దరు సీనియర్ల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైందని అంటున్నారు. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ టీడీపీలో చేరికతో సీనియర్ నేత దేవినేని ఉమ సీటు డైలమాలో పడింది. ఉమాను పక్కనే ఉన్న పెనమలూరుకు మార్చుతారంటూ ప్రచారం జరిగినా, ఆ సీటు వదులుకోడానికి మాజీ ఎమ్మెల్యే బొడే ప్రసాద్ సిద్ధంగా లేరు. ఆరునూరైనా తాను పోటీ చేస్తానని బొడే ప్రసాద్ ప్రకటన చేయడంతో ఉమా సీటుపైనా హైడ్రామా కొనసాగుతోంది. ఇదే సమయంలో మైలవరం టికెట్‌పై అభ్యంతరం లేకపోయినా, వసంత కృష్ణప్రసాద్ పేరు ప్రకటించకపోవడంతో ఏదైనా మార్పు చేస్తారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఇదే విధంగా నెల్లూరు జిల్లాలోని సర్వేపల్లి స్థానంపైనా తర్జనభర్జన కొనసాగుతోంది. ఈ సీటును సీనియర్ నేత సోమిరెడ్డి ఆశిస్తున్నారు. వరుసగా నాలుగు ఎన్నికల్లో ఓడిన సోమిరెడ్డికి మళ్లీ బరిలోకి దింపడంపై అధిష్టానం ఆలోచనలో పడిందంటున్నారు. ఐతే ఐదేళ్లుగా అధికార పార్టీకి వ్యతిరేకంగా పోరాటం సాగించిన సోమిరెడ్డిని తప్పించడం భావ్యం కాదనే కోణంలోనూ ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో సోమిరెడ్డికి ప్రత్యామ్నాయంగా ఆయన కుటుంబంలోనే ఎవరో ఒకరిని పోటీకి పెట్టే పరిస్థితి కనిపిస్తోందంటున్నారు.ఇక కర్నూలు జిల్లాకు చెందిన మాజీ మంత్రి గుమ్మనూరు జయరాంను అనంతపురం జిల్లా గుంతకల్లు టికెట్ ఇస్తామని పార్టీలోకి చేర్చుకున్నారు. ఐతే అక్కడ స్థానికంగా వ్యతిరేకత ఉండటంతో గుంతకల్లు సీటును ఇంతవరకు ప్రకటించలేదు. ఇదే విధంగా శ్రీకాకుళం జిల్లా పాతపట్నం, విజయనగరం జిల్లా ఎస్.కోట, కాకినాడ జిల్లాలోని కాకినాడ సిటీ, ప్రకాశం జిల్లా దర్శి, బాపట్ల జిల్లా చీరాల, అన్నమయ్య జిల్లా రాజంపేట, కర్నూలు జిల్లాలోని ఆలూరు, కోనసీమ జిల్లాలోని అమలాపురం, అనంతపురం అర్బన్ నియోజకవర్గాలకు అభ్యర్థుల ఎంపిక టీడీపీకి తలనొప్పిగా మారిందని చెబుతున్నారు.ఈ నియోజకవర్గాల్లో మాజీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులు సీట్లు ఆశిస్తుండగా, వారికి పోటీగా కొత్తగా పార్టీలో చేరిన వారు, ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలు రంగంలోకి దిగి టికెట్లు తన్నుకుపోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఒత్తిళ్ల మధ్య 16 స్థానాలను పెండింగ్‌లో పెట్టిన అధినేత చంద్రబాబు.. చివరికి ఎటువంటి నిర్ణయం తీసుకుంటారనే ఉత్కంఠ కొనసాగుతోంది.

## పిగన్నవరంలో పోటా పోటీ

కాకినాడ,మార్చి 16 ,ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని మరో నియోజకవర్గం పి గన్నవరం. ఈ నియోజకవర్గంలో తొలిసారి 1962లో ఎన్నికలు జరిగాయి. ఇప్పటి వరకు ఈ నియోజకవర్గంలో 14 సార్లు ఎన్నికలు జరిగాయి. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ ఏడుసార్లు విజయం సాధించగా, ఐదుసార్లు టీడీపీ, ఒకసారి వైసీపీ, ఒకసారి బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో ప్రస్తుతం 1,95,327 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 96,683 మంది కాగా, మహిళా ఓటర్లు 98,643 మంది ఉన్నారు. ఇప్పటి వరకు పి గన్నవరం నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ఫలితాలను చూస్తే.. ఇక్కడి ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఎక్కువసార్లు అండగా నిలబడ్డారు. తొలిసారి 1962లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన ఎన్ గణేశ్వరరావు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి సీపీఐ నుంచి పోటీ చేసిన బి నరసింహారావుపై 9590 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1967లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన గడ్డం మహలక్ష్మి ఇక్కడ గెలుపొందారు. తన సమీప ప్రత్యర్థి సీపీఐ నుంచి పోటీ చేసిన ఎన్ గణపతిరావుపై 11,676 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1972లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన గడ్డం మహలక్ష్మి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఎన్ గణపతిరావుపై 2162 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1978లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఎన్ గణపతిరావు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి జనతా పార్టీ నుంచి పోటీ చేసిన ఎస్ పేములుపై 14,504 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు.

## తిరుపతిలో పవన్ మాస్టర్ స్ట్రోక్

తిరుపతి, మార్చి 16 తిరుపతి అసెంబ్లీ స్థానాన్ని జనసేన దక్కించుకుంది. పొత్తులో భాగంగా ఆ పార్టీ అభ్యర్థి బరిలో దిగనున్నారు. పవన్ కళ్యాణ్ అనూహ్యంగా చిత్తూరు సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసరావును అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో అక్కడ నుంచి పోటీ చేయాలనుకున్న జనసేన నేతలు నిరుత్సాహానికి గురయ్యారు. కిరణ్ రాయల్, హరి ప్రసాద్ వంటి నేతలు ఆశావాహులుగా ఉన్నారు. ఆ ఇద్దరిలో ఒకరికి సీటు ఖాయమని ప్రచారం జరిగింది. కానీ పవన్ మాత్రం ఇటీవల పార్టీలో చేరిన ఆరణి శ్రీనివాసులకు టికెట్ కేటాయించారు. అందర్నీ ఆశ్చర్యంలో ముంచేత్తారు.వాస్తవానికి తిరుపతి అసెంబ్లీ సీటును తెలుగుదేశం పార్టీకి కేటాయిస్తారని ప్రచారం జరిగింది. అక్కడ టిడిపి ఇన్చార్జిగా సుగుణమ్మ ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆమె అభ్యర్థి అవుతారని అంతా భావించారు. ఒకవేళ జనసేనకు కేటాయించినా.. ఆ పార్టీలోకి వచ్చి జనసేన టికెట్ పై పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. మరోవైపు రాష్ట్రంలో జనసేనలో యాక్టివ్ ఉన్న నాయకుల్లో కిరణ్ రాయల్ ఒకరు. అటు హరిప్రసాద్ సైతం పార్టీలో చాలా యాక్టివ్ గా పని చేస్తూ వస్తున్నారు. పైగా వారు కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకులు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**